క్లుప్తంగా

జేఎన్‌టీయూహెచ్‌లో అధ్యాపకుల నిరసన

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో అధ్యాపకులు సమ్మె చేస్తున్నారు. శనివారం స్పందన బ్లాక్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ ఖన్నా, శ్రీనివాసరెడ్డి, దశరథం, కరుణాకర్, నరేష్‌యాదవ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌లోని గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ ఆవరణలో శనివారం చిరంజీవి చారిటుబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థుల తల్లిదండ్రులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ పి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించి విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు.

కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి మండల పరిధిలోని సర్వే నెంబర్ 336లోని ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాన్ని శనివారం మండల తహసీల్దార్ స్వామి ఆదేశాల మేరకు ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో గతంలో కబ్జాలు చేపడితే భారీగా కూల్చివేతలు చేపట్టి కేసులు కూడా పెట్టామని, అయినా కబ్జాలు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలానగర్‌లో స్వచ్ఛ భారత్

బాలానగర్: బాలానగర్‌లోని నర్సాపూర్ చౌరస్తాలోని ఎంఎస్‌ఎంఈ కార్యాలయంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం ఆవరణలోని మొక్కలు, పూలకుండీలను ఉద్యోగులు శుభ్రం చేశారు. గత సంవత్సరం తమ కార్యాలయం ఆవరణలో నాటిన పూల మొక్కలు పెరిగి పూలు పూయటం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందనగర్ కాలనీ వెల్ఫేర్ మాజీ అధ్యక్షుడి మృతి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ వెల్ఫేర్ మాజీ అధ్యక్షుడు, సంగీత్ నగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మాజీ సెక్రటరి వీరారెడ్డి (79) శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరారెడ్డి శనివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆయనకు సంతాపాన్ని వ్యక్తం చేసి కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. వీరారెడ్డి వివేకానందనగర్ కాలనీ స్థాపించినప్పటి నుంచి కాలనీ అసోసియేషన్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు.

కిందికుంట చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు ఔట్‌లెట్‌ను ఇరిగేషన్ అధికారులతో శనివారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు చుట్టు పక్కన కాలనీవాసులు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మురుగునీరు కలిసే చోట కాలనీల ఇన్‌లెట్, ఔట్‌లెట్ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. చెరువులో డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని, తూమును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం తలపించేలా చెరువుల సుందరీకరణ పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ విశ్వం, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు అప్పిరెడ్డి, మహేష్‌రెడ్డి, సాయిబాబు, శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాము, కేవీరావు, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గురువందన్ చాత్రాభినందన్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి పీఎస్ఎం స్కూల్ ఆవరణలో శనివారం భారత్ వికాస్ పరిషత్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ శాఖ ఆధ్వర్యంలో గురువందన్ చాత్రాభినందన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత్ వికాస్ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు అశ్విని సుబ్బారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 80 మంది పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను, విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి శాఖ మాజీ అధ్యక్షుడు జలవేందర్‌రావు, ప్రతినిధులు సుకృత్ కుమార్, శివరాతి యాదగిరి, కెన్నడి మూర్తి, సత్యనారాయణ, తబసుం సుబ్బారెడ్డి, రవిబాబు, పంచశీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహాగణపతిం మనసా స్మరామి

గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గణనాథుల మండపాల వద్ద శనివారం మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నేతలు మండపాల వద్దకు వచ్చి గణనాథులను దర్శించుకున్నారు. పలు ప్రాంతాల్లోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు


బాలానగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఇంజనీరింగ్ సంస్థ ఆధ్వర్యంలో..


పూజల్లో ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్


నృత్య ప్రదర్శనలో కళాకారిణులు


పూజల్లో కాంగ్రెస్ నాయకుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి


కేపీహెచ్‌బీ రోడ్డు నెం-2లో.. కార్పొరేటర్ శిరీష బాబూరావు దంపతులు


పూజల్లో టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు తదితరులు


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు


మూసాపేట ఇంద్ర ప్రస్థా అపార్టుమెంట్‌లో..


ఆంజనేయనగర్‌లో.. కాంగ్రెస్ పార్టీ మూసాపేట మాజీ అధ్యక్షుడు చున్నూ పాష


మూసాపేటలో.. కార్పొరేటర్ శిరీష బాబూరావు


పూలతో తయారు చేసిన వినాయకుడికి దీపాలు ముట్టిస్తున్న మహిళలు, చిన్నారులు


ప్రగతినగర్‌లో.. శ్రీ సాయి విద్యానికేత్ పాఠశాల విద్యార్థులు


సమతానగర్‌లో అన్నదానం చేస్తున్న మహమ్మద్ షాదుల్ తదితరులు


వివేకానందనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో..


వివేకానందనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో..


మల్లికార్జుననగర్‌లో.. కార్పొరేటర్ నర్సింహయాదవ్

సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ హయాంలోనే జరిగిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి 41వ రోజు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 4, 5వ ఫేజ్ ఎంఐజీ బ్లాక్ వద్ద రూ.10 లక్షల నిధులతో నీటి పైప్‌లైను పనులకు శంకుస్థాన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, అందులో భాగంగానే కేపీహెచ్‌బీ డివిజన్‌లో పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, ఇండోర్ స్టేడియాల ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను కలిగించామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 74 పార్కులను ఇప్పటి వరకు అభివృద్ధి చేశామని ప్రతి డివిజన్‌లో ఇండోర్ స్టేడియాలు, వ్యాయామశాలలు సైతం ఏర్పాటు చేశామని, అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి మరోసారి పట్టం కడతారని ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు.

కూకట్‌పల్లి డివిజన్‌లో..

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పూలబస్తీ కోరుకొండ గ్రీన్స్, కేఎస్ఆర్ టవర్స్ వద్ద రూ.55 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, అజయ, సుబ్బారావు, శేఖర్, ప్రేమకుమార్, ఫాయాజ్, జావేద్, అభిలాషరావు, రాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

ప్రజా సేవకే నా జీవితం అంకితం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ప్రజల ఆదరణ ఉన్నంతకాలం ప్రజా సేవకే నా జీవితం అంకితమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో రూ.61 లక్షలతో స్వర్ణధామనగర్, రామరాజునగర్ కాలనీ, అంజయ్యనగర్‌లో నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారాలతో నిధుల కొరత లేకుండా 70 ఏళ్లలో ప్రజలు చూడని అభివృద్ధిని చేసి చూపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, కర్రె జంగయ్య, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, వేణుగోపాల్‌రెడ్డి, లలితా, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, కనకరాజు, పోచయ్య, జహంగీర్, ఖాదీర్, కృష్ణరెడ్డి, సరోజ, బలరాజు, సందోషిదేవి, వాణి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, పిట్ల రాజు, గణేష్, దుబాయి మల్లేష్, ఐలేష్, ఉదయ్, సంపత్ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు బేబీ పాండ్ వద్ద జరుగుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను ట్రాఫిక్ సీఐ నర్సింహారావు, రమేష్ నాయక్‌తో కలిసి శనివారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనం సజావుగా, సంప్రదాయబద్ధంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిమజ్జనం ఏర్పాటు చేయాలని, నిమజ్జన పాయింట్ల వద్ద బార్ కేడింగ్, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పాండ్‌లో తగినంత నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గజ ఈతగాళ్లను మూడు షిఫ్టులలో నియమించాలన్నారు.


వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

జాతీయ స్థాయి శాస్త్రీయ తీగ వాయిద్య సంగీత పోటీలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని కృష్ణసింధూరి సంకల్ప లలిత కళల నిలయంలో జాతీయ స్థాయి శాస్త్రీయ తీగ వాయిద్య సంగీత పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. హిందూస్థానీ, కర్ణాటక శాస్త్రీయ సంగీత తీగ వాయిద్యాల పోటీలు నిర్వహించనున్నట్లు, ఇందులో 25 ఏళ్ల వయస్సు లోపు వారు అర్హులన్నారు. తీగ వాయిద్యం, వీణ, వయోలిన్‌లలో వేర్వేరుగా పోటీలుంటాయని, అభ్యర్థులకు 10 నిమిషాలు మాత్రమే సమయం ఉంటుందన్నారు. ప్రవేశ రుసుము రూ.500ఉంటుందని తెలిపారు. వీణ, వయోలిన్ పాఠ్యాంశంలో రాగాలాపన, కృతి, స్వరకల్పన ఏదైనా ఒక రాగంలో, సితార్ పాఠ్యాంశంలో ఆలాప్, విలంభిత్, దృత్‌గత్, తాన్, ఝూలాలతో ఏదైనా ఒక రాగంలో ఈ పోటీ ఉంటుందన్నారు. పోటీలో అక్టోబర్ 1 ఆదివారం ఉదయం 10 నుంచి కేపీహెచ్‌బీకాలనీ 5వ ఫేజు, సెంట్రమ్ మాల్ ఎదురుగా ఉన్న సంకల్ప లలిత కళానిలయం కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

లడ్డూ దక్కించుకున్న గొట్టిముక్కల పాండురంగారావు

భాగ్యనగర్‌కాలనీ: హెచ్‌ఎంటీ శాతవాహననగర్ కాలనీలోని రాంకీ పెరల్ విల్లాస్‌లోని గణనాథుడికి శనివారం లడ్డూ వేలం, నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ గొట్టిముక్కల పాండురంగారావు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన లడ్డూ వేలంలో లక్ష 33 వేల 116 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవుని ప్రసాదం లడ్డూ దక్కించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. లడ్డూ దక్కించుకున్న సందర్భంగా నిర్వాహకులు గొట్టిముక్కల పాండురంగారావు, ఆయన కుటుంబసభ్యులను మేళతాళాలతో ఆయన స్వగృహం వరకు ఊరేగింపుతో తీసుకొని వెళ్లారు.



ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమావేశం

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ క్యాంపస్‌లో జె హబ్ గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్‌లో శనివారం జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ స్టేట్ డా. ఎం. మహేందర్ రెడ్డి, ఐపీఎస్, ఇప్పనపల్లి చైర్మన్, సీఈఓ సీఐసీ గ్రూప్ యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా డా. హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్ కెనడాకు వచ్చిన జేఎన్‌టీయూ విద్యార్థులకు అన్ని విషయాల్లో తోడుగా ఉండటానికి యూఎస్‌లో ఓ జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సమావేశం ఏర్పాటు చేసిన డాక్టర్ సురేష్ కుమార్‌కు డాక్టర్ హరి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ మంజూర్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులు వారి లక్ష్యం కోసం యూనివర్సిటీలో ఉన్న అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని ముందుకు పోవాలన్నారు. రెక్టార్ డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల సమావేశంలో అనేక ఆలోచన ప్రస్తుతం చదువుతున్న వారికి ఎంతో ఉపయోగం అన్నారు. వీసీ కట్టా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నేడు విద్యార్థులు బాగా చదువుతున్నారని, ఎంతో సంతోషించాల్సిన విషయమన్నారు.


పూర్వ విద్యార్థులను సన్మానిస్తున్న వీసీ కట్టా నరసింహారెడ్డి తదితరులు

క్లుప్తంగా

జేఎన్‌టీయూహెచ్‌లో అధ్యాపకుల నిరసన

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో అధ్యాపకులు సమ్మె చేస్తున్నారు. శనివారం స్పందన బ్లాక్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ ఖన్నా, శ్రీనివాసరెడ్డి, దశరథం, కరుణాకర్, నరేష్‌యాదవ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌లోని గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ ఆవరణలో శనివారం చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థుల తల్లిదండ్రులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ పి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించి విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు.

కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి మండల పరిధిలోని సర్వే నెంబర్ 336లోని ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాన్ని శనివారం మండల తహసీల్దార్ స్వామి ఆదేశాల మేరకు ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో గతంలో కబ్జాలు చేపడితే భారీగా కూల్చివేతలు చేపట్టి కేసులు కూడా పెట్టామని, అయినా కబ్జాలు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలానగర్‌లో స్వచ్ఛ భారత్

బాలానగర్: బాలానగర్‌లోని నర్సాపూర్ చౌరస్తాలోని ఎంఎస్‌ఎంఈ కార్యాలయంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం ఆవరణలోని మొక్కలు, పూలకుండీలను ఉద్యోగులు శుభ్రం చేశారు. గత సంవత్సరం తమ కార్యాలయం ఆవరణలో నాటిన పూల మొక్కలు పెరిగి పూలు పూయటం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందనగర్ కాలనీ వెల్ఫేర్ మాజీ అధ్యక్షుడి మృతి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ వెల్ఫేర్ మాజీ అధ్యక్షుడు, సంగీత్ నగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మాజీ సెక్రటరి వీరారెడ్డి (79) శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరారెడ్డి శనివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆయనకు సంతాపాన్ని వ్యక్తం చేసి కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. వీరారెడ్డి వివేకానందనగర్ కాలనీ స్థాపించినప్పటి నుంచి కాలనీ అసోసియేషన్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు.

కింది కుంట చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు ఔట్‌లెట్‌ను ఇరిగేషన్ అధికారులతో శనివారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు చుట్టు పక్కన కాలనీవాసులు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మురుగునీరు కలిసే చోట కాలనీల ఇన్‌లెట్, ఔట్‌లెట్ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. చెరువులో డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని, తూమును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం తలపించేలా చెరువుల సుందరీకరణ పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ విశ్వం, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు అప్పిరెడ్డి, మహేష్‌రెడ్డి, సాయిబాబు, శివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాము, కేవీరావు, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గురువందన్ చాత్రాభినందన్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి పీఎస్‌ఎం స్కూల్ ఆవరణలో శనివారం భారత్ వికాస్ పరిషత్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ శాఖ ఆధ్వర్యంలో గురువందన్ చాత్రాభినందన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత్ వికాస్ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు అశ్విని సుబ్బారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 80 మంది పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను, విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి శాఖ మాజీ అధ్యక్షుడు జలవేందర్‌రావు, ప్రతినిధులు సుకృత్ కుమార్, శివరాతి యాదగిరి, కెన్నడి మూర్తి, సత్యనారాయణ, తబసుం సుబ్బారెడ్డి, రవిబాబు, పంచశీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహాగణపతిం మనసా స్మరామి

గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గణనాథుల మండపాల వద్ద శనివారం మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నేతలు మండపాల వద్దకు వచ్చి గణనాథులను దర్శించుకున్నారు. పలు ప్రాంతాల్లోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు



బాలానగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఇంజనీరింగ్ సంస్థ ఆధ్వర్యంలో..



పూజల్లో ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్



నృత్య ప్రదర్శనలో కళాకారిణులు



పూజల్లో కాంగ్రెస్ నాయకుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి



కేపీహెచ్‌బీ రోడ్డు నెం-2లో.. కార్పొరేటర్ శిరీష బాబూరావు దంపతులు



పూజల్లో టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు తదితరులు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు



మూసాపేట ఇంద్ర ప్రస్థా అపార్టుమెంట్‌లో..



ఆంజనేయనగర్‌లో.. కాంగ్రెస్ పార్టీ మూసాపేట మాజీ అధ్యక్షుడు చున్నూ పాష



మూసాపేటలో.. కార్పొరేటర్ శిరీష బాబూరావు



పూలతో తయారు చేసిన వినాయకుడికి దీపాలు ముట్టిస్తున్న మహిళలు, చిన్నారులు



ప్రగతినగర్‌లో.. శ్రీ సాయి విద్యానికేత్ పాఠశాల విద్యార్థులు



సమతానగర్‌లో అన్నదానం చేస్తున్న మహమ్మద్ షాదుల్ తదితరులు



వివేకానందనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో..



వివేకానందనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో..



మల్లికార్జుననగర్‌లో.. కార్పొరేటర్ నర్సింహయాదవ్

సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ హయాంలోనే జరిగిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి 41వ రోజు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 4, 5వ ఫేజ్ ఎంఐజీ బ్లాక్ వద్ద రూ.10 లక్షల నిధులతో నీటి పైప్ లైను పనులకు శంకుస్థాన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, అందులో భాగంగానే కేపీహెచ్‌బీ డివిజన్‌లో పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, ఇండోర్ స్టేడియాల ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను కలిగించామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 74 పార్కులను ఇప్పటి వరకు అభివృద్ధి చేశామని ప్రతి డివిజన్‌లో ఇండోర్ స్టేడియాలు, వ్యాయామశాలలు సైతం ఏర్పాటు చేశామని, అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి మరోసారి పట్టం కడతారని ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు.

కూకట్‌పల్లి డివిజన్‌లో..

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పూలబస్తీ కోరుకొండ గ్రీన్స్, కేఎస్‌ఆర్ టవర్స్ వద్ద రూ.55 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, అజయ, సుబ్బారావు, శేఖర్, ప్రేమకుమార్, ఫాయాజ్, జావేద్, అభిలాషరావు, రాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

ప్రజా సేవకే నా జీవితం అంకితం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ప్రజల ఆదరణ ఉన్నంతకాలం ప్రజా సేవకే నా జీవితం అంకితమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో రూ.61 లక్షలతో స్వర్ణధామనగర్, రామరాజునగర్ కాలనీ, అంజయ్యనగర్‌లో నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారాలతో నిధుల కొరత లేకుండా 70 ఏళ్లలో ప్రజలు చూడని అభివృద్ధిని చేసి చూపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, కర్రె జంగయ్య, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, వేణుగోపాల్‌రెడ్డి, లలితా, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, కనకరాజు, పోచయ్య, జహంగీర్, ఖాదీర్, కృష్ణరెడ్డి, సరోజ, బలరాజు, సంతోషిదేవి, వాణి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, పిట్ల రాజు, గణేష్, దుబాయి మల్లేష్, ఐలేష్, ఉదయ్, సంపత్ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు బేబీ పాండ్ వద్ద జరుగుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను ట్రాఫిక్ సీఐ నర్సింహారావు, రమేష్ నాయక్‌తో కలిసి శనివారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనం సజావుగా, సంప్రదాయబద్ధంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిమజ్జనం ఏర్పాటు చేయాలని, నిమజ్జన పాయింట్ల వద్ద బార్ కేడింగ్, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పాండ్‌లో తగినంత నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గజ ఈతగాళ్లను మూడు షిఫ్ట్‌లలో నియమించాలన్నారు.



వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు



జాతీయ స్థాయి శాస్త్రీయ తీగ వాయిద్య సంగీత పోటీలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని కృష్ణసింధూరి సంకల్ప లలిత కళల నిలయంలో జాతీయ స్థాయి శాస్త్రీయ తీగ వాయిద్య సంగీత పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. హిందూస్థానీ, కర్ణాటక శాస్త్రీయ సంగీత తీగ వాయిద్యాల పోటీలు నిర్వహించనున్నట్లు, ఇందులో 25 ఏళ్ల వయస్సు లోపు వారు అర్హులన్నారు. తీగ వాయిద్యం, వీణ, వయోలిన్‌లలో వేర్వేరుగా పోటీలుంటాయని, అభ్యర్థులకు 10 నిమిషాలు మాత్రమే సమయం ఉంటుందన్నారు. ప్రవేశ రుసుము రూ.500ఉంటుందని తెలిపారు. వీణ, వయోలిన్ పాఠ్యాంశంలో రాగాలాపన, కృతి, స్వరకల్పన ఏదైనా ఒక రాగంలో, సితార్ పాఠ్యాంశంలో ఆలాప్, విలంభిత్, దృత్‌గత్, తాన్, ఝూలాలతో ఏదైనా ఒక రాగంలో ఈ పోటీ ఉంటుందన్నారు. పోటీలో అక్టోబర్ 1 ఆదివారం ఉదయం 10 నుంచి కేపీహెచ్‌బీకాలనీ 5వ ఫేజు, సెంట్రమ్ మాల్ ఎదురుగా ఉన్న సంకల్ప లలిత కళానిలయం కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

లడ్డూ దక్కించుకున్న గొట్టిముక్కల పాండురంగారావు

భాగ్యనగర్‌కాలనీ: హెచ్‌ఎంటీ శాతవాహననగర్ కాలనీలోని రాంకీ పెరల్ విల్లాస్‌లోని గణనాథుడికి శనివారం లడ్డూ వేలం, నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ గొట్టిముక్కల పాండురంగారావు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన లడ్డూ వేలంలో లక్ష 33 వేల 116 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవుని ప్రసాదం లడ్డూ దక్కించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. లడ్డూ దక్కించుకున్న సందర్భంగా నిర్వాహకులు గొట్టిముక్కల పాండురంగారావు, ఆయన కుటుంబసభ్యులను మేళతాళాలతో ఆయన స్వగృహం వరకు ఊరేగింపుతో తీసుకొని వెళ్లారు.



ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమావేశం

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ క్యాంపస్‌లో జె హబ్ గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్‌లో శనివారం జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ స్టేట్ డా. ఎం. మహేందర్ రెడ్డి, ఐపీఎస్, ఇప్పనపల్లి చైర్మన్, సీఈఓ సీబీసీ గ్రూప్ యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా డా. హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్ కెనడాకు వచ్చిన జేఎన్‌టీయూ విద్యార్థులకు అన్ని విషయాల్లో తోడుగా ఉండటానికి యూఎస్‌లో ఓ జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఏర్పాటు చేశానన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సమావేశం ఏర్పాటు చేసిన డాక్టర్ సురేష్ కుమార్‌కు డాక్టర్ హరి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ మంజూర్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులు వారి లక్ష్యం కోసం యూనివర్సిటీలో ఉన్న అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని ముందుకు పోవాలన్నారు. రెక్టార్ డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల సమావేశంలో అనేక ఆలోచన ప్రస్తుతం చదువుతున్న వారికి ఎంతో ఉపయోగం అన్నారు. వీసీ కట్టా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నేడు విద్యార్థులు బాగా చదువుతున్నారని, ఎంతో సంతోషించాల్సిన విషయమన్నారు.



పూర్వ విద్యార్థులను సన్మానిస్తున్న వీసీ కట్టా నరసింహారెడ్డి తదితరులు

